Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 22 ] AMARAVATI, TUESDAY, 23rd NOVEMBER , 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd November, 2021.

## L. A. Bill No. 22 of 2021

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CINEMAS (REGULATION) ACT 1955.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows, -

1. (1) This Act may be called the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Act, 2021. Short title and Commencement.

(2) It shall be deemed to have come into force on and from the 12th November, 2021.

2. In the Andhra Pradesh Cinemas (Regulation) Act 1955, after section 5, the following section shall be inserted, namely,- Insertion of new section 5-A. Act 4 of 1955.

online booking Platform. "5-A. Notwithstanding anything contained in this Act and Platform. the Rules, no licensee shall offer to sell or allowed to be sold any tickets for admission into cinematograph exhibition except through the online booking platform of the Government Company on such terms and conditions as may be prescribed from time to time, in this regard."

3. (1) The Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Ordinance,2021 is hereby repealed. Repeal and Savings. Ordinance No.20 of 2021.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

In order to enhance movie-theatre experience in the State of Andhra Pradesh, the Govt. has decided to introduce seamless online movie booking system, in the lines of Indian Railways online ticketing system;

The proposed online movie booking system enable the audience or moviegoer to book their tickets for their choice movie at their selected theatre by making a phone call, surfing the Internet, by sending SMS etc;

It caters to the people to get cinema ticket without hassle and save time of standing in long queues, journeys and to avoid disappointment of non-availability;

The proposed online movie booking system reduces traffic problems and pollution and helps in checking Black-marketing. The proposed online booking system will stop the tax evasion and enable the Revenue Department to collect GST & Service Taxes etc., within time. Therefore, the Government have decided to amend the act suitably;

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Cinemas (Regulation) Act, 1955 (Act 4 of 1955) suitably.

As the Legislature of the State of Andhra Pradesh is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Cinemas (Regulation) Amendment Ordinance, 2021 (A.P. Ordinance No.20 of 2021) was promulgated by the Governor on 9th November, 2021.

The bill seeks to replace the said ordinance and to give effect to the above decision.

**Y.S. JAGAN MOHAN REDDY**
**CHIEF MINISTER**

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 2 of the Bill authorizes the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such notifications issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**Y.S. JAGAN MOHAN REDDY**
**CHIEF MINISTER**

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

Y.S. JAGAN MOHAN REDDY
CHIEF MINISTER

P. BALAKRISHNAMACHARYULU,
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2021, నవంబరు నెల, 23వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 22వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధీకరణ) చట్టము, 1955ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 12 నవంబరు, 2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధీకరణ) చట్టము, 1955లో, 5వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,- 5-ఏ అను క్రొత్త పరిచ్ఛేదమును చొప్పించుట. 1955లోని 4వ చట్టము.

ఆన్‌లైన్ బుకింగ్ విధానము. "5-ఏ. ఈ చట్టము మరియు నియమములలో ఏమి ఉన్నప్పటికీ, ఎట్టి లైసెన్సుదారు, ఈ విషయంలో ఆయా సమయములందు విహితపరచబడునట్టి నిబంధనలు మరియు షరతులపై ప్రభుత్వ కంపెనీకి చెందిన ఆన్‌లైను బుకింగు విధానము ద్వారా తప్ప, సినిమాటోగ్రాఫ్ ప్రదర్శనలోనికి ప్రవేశమునకై ఏవేని టిక్కెట్లను అమ్మజూపరాదు లేదా అమ్ముటకు అనుమతించరాదు."

3. (1) ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయబడినది. రద్దు మరియు వ్యావృత్తులు. 2021లోని 20వ అధ్యాదేశము.

(2) అట్టి రద్దుతో సంబంధము లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేదా ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మూవీ - థియేటరు అనుభూతిని పెంచుటకుగాను భారతీయ రైల్వేల ఆన్‌లైను టికెటింగు విధాన తరహాలో లోపములేని ఆన్‌లైను మూవీ బుకింగు విధానమును ప్రవేశపెట్టుటకు ప్రభుత్వము నిర్ణయించినది;

ప్రతిపాదిత ఆన్‌లైను మూవీ బుకింగు విధానము, ఒక ఫోన్‌కాల్ చేయుట ద్వారా, అంతర్జాలంలో అన్వేషణ ద్వారా ఎస్ఎంఎస్‌లను పంపించుట ద్వారా వీక్షకులు లేదా చలన చిత్రములకు వెళ్ళువారు తాము ఎంచుకున్న థియేటర్‌లో తమకు నచ్చిన చలన చిత్రమునకు టిక్కెట్లు బుక్ చేసుకొనుటకు వారికి వీలు కల్పిస్తున్నది;

ఇబ్బంది లేకుండా ప్రజలు టిక్కెట్లు పొందుటకు ఏర్పాటు చేయుచున్నందున మరియు పెద్ద పెద్ద వరుసలలో నిలబడుట, ప్రయాణములు చేయుట నుండి సమయం మిగులుతున్నందున మరియు టిక్కెట్లు దొరకవనే నిరాశను నివారించుచున్నది;

ప్రతిపాదిత ఆన్‌లైన్ మూవీ బుకింగు విధానము ట్రాఫిక్ మరియు కాలుష్య సమస్యలను తగ్గించుచున్నందున మరియు బ్లాక్ మార్కెట్‌ను నివారించుటకు సహాయపడుతున్నందుననూ, పన్ను ఎగవేతను అపివేసి, సకాలంలో జి.ఎస్.టి. మరియు సేవా పన్నులు మొదలగు వాటిని వసూలు చేయుటకై రెవెన్యూ శాఖకు వీలు కల్పిస్తున్నది. అందువలన, ఈ చట్టమును తగిన విధముగా సవరించవలెనని ప్రభుత్వము నిర్ణయించినది;

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధీకరణ) చట్టము, 1955 (1955లోని 4వ చట్టము)ను తగు రీతిగా సవరించాలని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రొరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందున మాన్యశ్రీ గవర్నరు 9 నవంబరు, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 20వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు.

ఈ బిల్లు, పైన పేర్కొనిన లక్ష్యములను సాధించుటకు మరియు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

వై. యస్. జగన్‌మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 2 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

వై. యస్. జగన్‌మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ సినిమాల (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వై. యస్. జగన్‌మోహన్ రెడ్డి,
ముఖ్యమంత్రి

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.